ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
సోమవారం | 18 ఆగస్టు, 2025 | పేజీలు :06

## రైతులకు యూరియా తిప్పలు



వివరాలు మెయిన్ లో

## ముఖ్యమంత్రితో కలిసి

# జగిత్యాల అభివృద్ధికి కృషి

### ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్



**ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ :** జగిత్యాల రూరల్ మండలం తిమ్మాపూర్, గుట్రాజ్ పల్లి గ్రామలలో ఆదివారం పలువురికి మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు భూమిపూజ చేసి జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ ఇందిరమ్మ ఇండ్లకు లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జగిత్యాల రూరల్ మండలం సంఘంపల్లి, సోమన్ పల్లి, అనంతారం, గుట్రాజ్ పల్లి, తిమ్మాపూర్, ధర్మారం గ్రామలలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు 82 లక్షలతో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి ధర్మారం గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 17 లక్షలతో నిర్మించిన అదనపు తరగతి గదులను వంటగది మరుగు దొడ్లను జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ ప్రారంభించారు. ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేదలందరికీ సొంతింటి కల నెరవేర్చేందుకు ఇళ్లు లేని పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లను అందజేయాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఒక్కరికి సంక్షేమథకాలు అందిస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం లబ్ధిదారులకు రూ.5 లక్షల వరకు ఆర్థిక సహాయం అందనుంది అని, ఈ నిధులను నాలుగు విడతల్లో ప్రభుత్వం లబ్ధిదారుల అకౌంట్లో జమ చేస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి మహిళా సంఘాల సభ్యులకు లక్ష రుణం సౌకర్యం. ఇంటి నిర్మాణం స్థలం కలిగి ఉన్న కుటుంబాలకు మొదటి విడతలో అందజేస్తామన్నారు. ప్రాధాన్యత క్రమంలో అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందజేస్తామని విడతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు మంజూరు అవుతాయని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని, పాఠశాలలో ఉపాధ్యాయుల ఖాళీలు భర్తీ చేసి, ప్రమోషన్లకు పచ్చజెండా ఊపారు. ప్రభుత్వ పాఠశాలలో నూతన సాంకేతిక పరిజ్ఞానం పరిచయం చేసి, బోధన చేయటం జరుగుతుంది. తెలంగాణ రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరు. ఉచిత బస్సు, ఉచిత కరెంట్, రైతు భరోసా, రుణ మాఫీ, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇండ్ల ఇలా అనేక సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని ఎమ్మెల్యే అన్నారు. ముఖ్యమంత్రితో కలిసి పనిచేసి జగిత్యాల అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. రాష్ట్రంలో విద్య వైద్యం వ్యవసాయం పెద్దపీట అని రాజకీయాలు ఎన్నికల వరకే పరిమితం అభివృద్ధి నిరంతర ప్రక్రియ అన్నారు. నేషనల్ హై వే పరిధిలో ఉన్న అనంతారం బ్రిడ్జి విషయంలో ఎంపీ అరవింద్ దృష్టికి, కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని స్థానిక సంస్థలలో కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిఈఓ రాములు నాయక్, ఇంచార్జీ ఎమ్మార్వో అరుణ్, ఎంపిడిఓ రమాదేవి, ఎంఈఓ గాయత్రీ, ఏఈ రాజ మల్లయ్య, గ్రామ కార్యదర్శులు, సీనియర్ నాయకులు ముస్కు ఎల్లారెడ్డి, మహేశ్వర్ రావు, రౌతుగంగాధర్, మాజీ సర్పంచ్లులు మల్లవ్వ, మల్లయ్య, అంజన్న, లక్ష్మ ణ్, మాజీ ఎంపిటిసిలు గిద్దె శంకర్, రాజేశ్వర్ రెడ్డి, ప్రకాశ్, చిర్ర నరేష్, శ్రీను, సురేందర్, మహేష్, భూమన్న, సత్యనారాణ, గంగరాజం, సురేష్, మోహన్ రెడ్డి, రంజిత్, రాజేందర్, రాజేష్, ధనేశ్వర్ రావు, సాగర్, గ్రామ మండల నాయకులు, మహిళలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు .

## నిబంధనలకు విరుద్ధంగా

# డిజె నిర్వహిస్తే కఠిన చర్యలు



**ప్రజాపక్షం/వేములవాడటౌన్:** వేములవాడ పోలీస్ స్టేషన్లో పట్టణ పరిధిలోని డిజే యజమనులతో సమావేశం నిర్వహించి డిజే యజమానులు పోలీస్ల సూచనలు బేఖాతరు చేస్తూ నిబంధనలకు విరుద్ధంగా డిజే నిర్వహించినట్లు అయితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా డి.జే లు నిర్వహించిన ,యాంప్లిఫైయర్ తో బాక్స్ లు ఏర్పాటు చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని, గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో మండపాల వద్ద కానీ, శోభయత్రలో కానీ డీజేలు కానీ యాంప్లిఫైయర్ తో బాక్స్లు ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బంది కలిగించిన డిజే యజమానులతో పాటుగా నిర్వహకులపై కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. గణేష్ మండపాల వద్ద పోలీస్ అధికారుల అనుమతితో చిన్న స్పీకర్లు మాత్రమే ఏర్పాటు చేసుకోవాలని అదికూడా రాత్రి 10 గంటల వరకు మాత్రమే అని, అధిక శబ్దాలు చేసే డిజేల వలన చిన్న పిల్లలు, విద్యార్థుల చదువుకు, వృద్ధులు ఆరోగ్యనికి ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో డిజే నిర్వహాకులపై డయల్ 100 కాల్స్ వస్తున్నాయని పట్టణ పరిధిలో ఎట్టి పరిస్థితుల్లో డిజేలకు అనుమతి లేదు అని స్పష్టం చేశారు.

## సింగరేణి కాలనీల సమస్యలను

# పరిష్కరించాలని డిమాండ్

**ప్రజాపక్షం/శ్రీరాంపూర్:** సింగరేణి కాలనీలలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం యూనియన్ ఆధ్వర్యంలో శ్రీరాంపూర్ ప్రాంతం ఆర్కె 6, నస్పూర్ డిస్పెన్సరీ ఏరియాలలో బస్తీబాట నిర్వహించారు. ఈ సందర్భంగా తుమ్మల రాజారెడ్డి మాట్లాడుతూ రెండు రోజుల క్రితం కురిసిన వర్షాలకు కంపెనీ క్వార్టర్లలో నివసిస్తున్న కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని తెలిపారు. ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థ చాలా దుర్భరంగా ఉందని, ఎత్తుగా ఉండటంతో నీరు క్వార్టర్లలోకి చేరి నిత్యవసర వస్తువులు, బియ్యం బస్తాలు తడిసిపోయాయని చెప్పారు. ఫ్రిడ్జ్ వంటి ఎలక్ట్రానిక్ వస్తువులు నీటితో తడవడంతో ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇట్టి సమస్యలను స్థానిక ఏరియా జిఎం, సివిల్ డివిజన్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. అదనంగా సొంత ఇల్లు పథకం అవసరాన్ని కార్మికులకు, వారి కుటుంబ సభ్యులకు వివరించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్షుడు గుల్ల బాలాజీ, నాయకులు సాయిళ్ల శీను, వెంకట్ రెడ్డి, మెడివెల్లి శ్రీనివాస్, పెరుక సదానందం, శ్రీపతి బానేష్, ప్రతాప్, తోడే సుధార్ పాల్గొన్నారు.



# నూతన విద్యావిధానం 2020 రద్దు చేయాలి

**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:** నూతన విద్యావిధానం 2020ని రద్దు చేసి దేశంలో శాస్త్రీయ విద్యావిధానం అమలు చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ మాజీ నాయకులు వర్ణ వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కోతిరాంపూర్‌లోని ముకుందలాల్ మిశ్రాభవన్‌లో విద్యావైజ్ఞానిక శిక్షణ తరగతులు నిర్వహించారు. ఎస్‌ఎఫ్‌ఐ మాజీ నాయకులు వర్ణ వెంకటరెడ్డి విద్యార్థులకు బోధించారు. కులాలు, మతాల పేరిట విద్యార్థుల మెదడులో విషాన్ని నింపుతున్న పరిస్థితి ఉందని తెలియజేశారు. ప్రతి విద్యార్థికి కులమతాలకతీతంగా సమానమైన విద్య ఈ దేశంలో ఉండాలన్నారు. అందుకు ఎస్‌ఎఫ్‌ఐ నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నూతన విద్యా విధానం తీసుకువచ్చి విద్యారంగాన్ని పూర్తిగా విచ్చిన్నం చేస్తూ మహనీయుల చరిత్రను వక్రీకరిస్తున్నారని పేర్కొన్నారు. వెంటనే నూతన విద్యావిధానాన్ని రద్దు చేయాలన్నారు. కరీంనగర్ ఎంపి, కేంద్ర మంత్రి బండి సంజయ్ కరీంనగర్‌ను విద్యాహబ్‌గా




మార్చుతానని చెప్పి ఇప్పటి వరకు కరీంనగర్‌లో ఐఐటి, ఎన్‌ఐటి తీసుకురావడంలో విఫలమయ్యారన్నారు. జిల్లా అధ్యక్షుడు కాంపెల్లి అరవింద్, అభిలాష్, వినయ్ సాగర్, సహాయ కార్యదర్శులు భోగేశ్వర్, గట్టు ఆకాష్, జిల్లా కమిటీ సభ్యులు సందేశ్, రాకేష్, మానస, తేజశ్రీ నాయకులు పాల్గొన్నారు.

## ఆవోప గోల్డ్ మెడల్ మెరిట్ అవార్డు అందుకున్న విశాల్

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** కరీంనగర్ ఆర్యవైశ్య అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్(ఆవోప)గోల్డ్ మెడల్ అవార్డును ఎలిగేడు మండల కేంద్రానికి చెందిన తాటి పెల్లి విశాల్ అందుకున్నాడు.ఆదివారం కరీంనగర్ లోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలోఏర్పాటు చేసిన మెరిట్ అవార్డులో విశాల్ కు పాలీసెట్ లో ప్రతిభ కనబరిచినందుకు ఎస్‌ఆర్‌ఆర్ కాలేజ్ హెచ్, ఓ, డి అసిస్టెంట్ ప్రొఫెసర్ వంగల శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆవోప అధ్యక్షులు నలుమాచు సుదర్శనం ప్రధాన కార్యదర్శి వోల్లాల సత్యనారాయణ కోశాధికారి కట్కూరు చంద్రశేఖర్ మెరిట్ అవార్డు కన్వీనర్ అక్కినపల్లి శివ జ్యోతినాగరాజు భరోసా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు అక్కినేపల్లి నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**ప్రజాపక్షం /చందుర్తి :** మండలం లో కురుస్తున్న వర్షాల వల్ల సీజనల్ వ్యాధులు సోకే ప్రమాదం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారి సురేష్ కుమార్ సూచించారు.వర్షపు నీరు నిల్వ ఉండకుండా ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు.మురుగు నీటి లో దోమలు త్వరగా వృద్ధి చెంది రోగాలకు కారణం అవుతాయని , వాటి వల్ల చిన్న పిల్లలు తీవ్ర అనారోగ్యం బారినపడతారన్నారు.వర్షం లో తడవడం వల్ల జలుబు,జ్వరం మొదలైన ఆరోగ్య సమస్యలు వస్తాయని అత్యవసరమైతే తప్ప ఇళ్ళ లో నుండి బయటకు రావద్దన్నారు.వర్షాకాలం పోయేవరకు కాచి చల్లార్చిన నీటిని తాగాలని,అప్పటికప్పుడు వండిన పదార్థాలను తినాలని , నిల్వ ఉంచిన పదార్థాలను తినకూడదని సూచించారు.అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటునే ఎలాంటి ఆరోగ్య సమస్య అనిపించిన వెంటనే ఆయా గ్రామాల్లోని తమ సిబ్బందిని గానీ , మండల కేంద్రం లోని ఆసుపత్రిని గానీ సందర్శించాలని తెలిపారు.

## నగదు అపహరణ

**ప్రజాపక్షం/చందుర్తి :** ఇండియన్ గ్యాస్ గోదాం లో దొంగతనం జరిగి 7 వేల రూపాయాల నగదు అపహరణ జరిగిన ఘటన మండలం కేంద్రం లో శనివారం చోటు చేసుకుంది. చందుర్తి ఎస్సై జిల్లెల్ల రమేష్ కథనం మేరకు .... మండల కేంద్రానికి శివారు లో ఉన్న దీక్షిత ఇండియన్ గ్యాస్ గోదాం నిర్వాకులు శనివారం సాయంత్రం గోదాం ఆఫీస్ రూంకి తాళం వేసి , ఆదివారం ఉదయం వచ్చి చూడగా గుర్తుతెలియని దుండగులు ఆఫీస్ రూం గోడకు రంధ్రం చేసి రికార్డు లు చెల్లాచెదురుగా పడేసి, 7 వేల రూపాయాల నగదు దొంగిలింపబడినట్లుగా దరఖాస్తు ఇచ్చారు.దీనిపై కేసు నమోదు చేసుకొని వేలిముద్రలు,క్లూస్ టీం పర్యవేక్షణ లో ఆధారాలు సేకరించి , సిసిపుటేజ్ పరిశీలించి విచారణ చేస్తున్నమన్నారు.

## ఆపరేషన్ కగార్ నిలిపివేయాలి

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** ఆపరేషన్ కగార్ నిలిపివేయాలని ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక నాయకులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 24 న అంబేద్కర్ భవన్ వరంగల్ లో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిస్తూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటి ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఆదివారం కరపత్రం, పోస్టర్ ఆవిష్కరించారు. వేదిక జిల్లా కన్వీనర్, సమన్వయకర్త ముడిమడుగుల మల్లన్న ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పౌరహక్కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్క నారాయణ రావు హాజరై మాట్లాడుతూ మధ్య భారత దేశంలో ఆదివాసీల యొక్క హత్యాకాండను నిరసిస్తూ ఆపరేషన్ కగార్ ను నిలిపివేసి, పోలీస్ క్యాంపులు ఎత్తివేయాలని, తక్షణమే కాల్పుల విరమణ ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 1/70 యాక్ట్, అటవీ హక్కుల పరిరక్షణ చట్టం, పెసా




చట్టం, గ్రామసభ తీర్మానాలు అమలుపరచాలని, ఆదివాసులను చంపే హక్కు ఎవరికీ లేదని రాజ్యాంగంలో ఆర్టికల్ 21 జీవించే హక్కును కాలరాయొద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో పిడీఎం రాష్ట్ర నాయకులు చంద్ర మౌళి, రైతాంగ సమితి రాష్ట్ర అధ్యక్షులు జక్కుల వెంకటయ్య, వేదిక రాష్ట్ర కో కన్వీనర్లు మార్వాడీ సుదర్శన్, కట్టా విశ్వనాథ్, రత్నకుమార్, గుమ్మడి కొమురయ్య, రామిల్ల బాపు, రవి,జిందం ప్రసాద్, వై.లెనిన్, రాజన్న, లక్ష్మణ్, నారా వినోద్, బండారి రాజలింగు, పులిపాక రవీందర్, గాండ్ల మల్లేశం, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు సంతోష్ కుమార్ కృషి

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** పర్యావరణ పరిరక్షణ కొరకై నిరంతరం కృషి చేస్తూ విత్తన గణపతి ని పంపిణీ చేస్తున్న మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ కృషి అభినందనీయమని అన్నారు. రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ ఆదివారం ఎన్టీపీసీ లో హరిత సెన బాధ్యులు విత్తన గణపతులను మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గం కాలుష్య రహితంగా ఉండాలని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హరితహారం కార్యక్రమం లో లక్షలాది మొక్కలు నాటడం జరిగిందని, అదేవిదంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరితసేన లో భాగంగా వేలాది మొక్కలు నాటడం జరిగిందని తెలిపారు. ఒక యజ్ఞం లా సంతోష్ కుమార్ పర్యావరణ పరిరక్షణకై



కృషి చెయ్యడం బావి తరాలకు ఎంతో ఉపయోగం అన్నారు. ప్రతీ ఒక్కరు మట్టి గణపతి, విత్తన గణపతి ని పూజించి పర్యావరణాన్ని కాపాడాలని రామగుండం నియోజకవర్గ ప్రజలను ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో మాజీ డిప్యూటీ మేయర్ అభిషేక్ రావు,హరితసేన రాష్ట్ర కోర్డినేటర్ గర్రెపల్లి సతీష్, చెప్యాల రాజేశ్వర్ రావు,తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఎక్సలెన్స్ అవార్డు అందుకున్న డా. జూపల్లి తిరుమల రావు

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో గురువారం హైదరాబ్బాద్ మహా నగరం, కింగ్ కోట్టిలో ఉన్న తెలంగాణ సరస్వతి పరిషత్ లో జాతీయ చైర్మన్ డా, కొప్పుల విజయ్ కుమార్ సమక్షం లో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ప్రముఖ అడ్వకేట్, ల్యాండ్ ఎక్స్పర్ట్ , తెలంగాణ అగ్రికల్చర్, ఫార్మర్స్ వెల్ఫేర్ కమిషన్ సభ్యులు యం. సునీల్ కుమార్ (భూమి) , అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ మత్తయ్య , దళితరత్న యస్. రాజు, ప్రముఖ సైకాలజిస్ట్ & హిప్నో థెరపిస్ట్ డా. హిప్నో పద్మ కమలాకర్, తెలంగాణ హైకోర్టు ప్రముఖ అడ్వకేట్ కడారి రమేష్ చేతుల మీదుగా సౌత్ ఇండియా చైర్మన్ డా. జూపల్లి తిరుమల రావు ఎంతో ప్రతీష్టమ్మకమైన డా. బి. ఆర్. అంబేద్కర్ ఎక్సలెన్స్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా తిరుమల రావు మాట్లాడుతూ మానవ హక్కుల పరిరక్షణ కోసం మానవత్వానికి ప్రతిక గా తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల్లో కూడా అందరికీ మార్గదర్శకంగా ఉంటూన్న డా కొప్పుల విజయ్ కుమార్ అడుగుజాడల్లో నేడు కొన్ని వేల



మంది నడవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సమాజం లో రేపటి వెలుగుల కోసం డా. కొప్పుల విజయ్ కుమార్ ఒక అడుగు ముందుకు వేస్తే అయిన వెనుక వేలాది మంది అడుగులు పడుతున్నాయని తెలిపే ఓ గొప్పా మంచి సందేశాత్మకమే ఈ సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ అని కొనియాడారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా స్నేహిత వ్యవహారించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ చీస్ సెక్రటరీ డా. వై. ఆర్. ఆర్. మోహన్ రావు, ముఖ్య సలహాదారులు మార్గం విజయ్ పటేల్, షేక్ అమీర్ హుస్సేన్, నేషనల్ బోర్డు డైరెక్టర్ కె. రవిబాబు, బి. సుధాకర్, కె మధుకర్, కె. ఆదినారాయణ, కొప్పుల మనోజ్ కుమార్, పలువురు హ్యూమన్ రైట్స్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు కేశవపట్నం విద్యార్థుల ఎంపిక





**ప్రజాపక్షం/శంకరపట్నం:** మండల కేంద్రంలోని కేశవపట్నం ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు సానియా, ఆదిదుర్గ రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు సుభాష్ తెలిపారు. ఈ నెల 16న జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా స్థాయి ఎంపిక పోటీలలో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి 18, 19 తేదీలలో రంగారెడ్డి జిల్లా గురుకుల విద్యాపీట్ హైస్కూల్ ఇబ్రహీంపట్నంలో జరిగే రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు సుభాష్, పిడి భక్తు రాజకుమార్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ అనిత, గ్రామస్తులు తణుకు ఓంకార్, గాజుల శ్రీనివాస్, జాతీయ క్రీడాకారుడు సంపత్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## హుజురాబాద్‌లో రోడ్డు ప్రమాదం..

**ప్రజాపక్షం / హుజురాబాద్ :** హుజురాబాద్ పట్టణంలో విషాదం నెలకొంది. పట్టణానికి చెందిన హోంగార్డు బొడిగ తిరుపతి కుమారుడు బొడిగ సందీప్(25) రోడ్డు ప్రమాదంలో మరణించాడు. ఈ ఘటన ఆదివారం బతుకమ్మ సొలల్ల వద్ద జరిగింది. స్థానికుల కథనం ప్రకారం తన స్కూటీపై వెళ్తున్న సందీప్‌ను ఎదురుగా వస్తున్న ఆటో ట్రాలీ బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సందీప్ తలకు, శరీరానికి తీవ్రగాయాలయ్యాయి. వెంటనే అతడిని ఆసుపత్రికి తరలించే లోపే అక్కడిక్కడే ప్రాణాలు కోల్పోయినట్లు తెలిసింది. సందీప్ మరణంతో అతని కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులలో తీవ్ర విషాదం అలుముకుంది. కింది వాడకు చెందిన పంజాల కృష్ణ అంత్యక్రియల ఏర్పాట్లలో భాగంగా సందీప్ కార్యక్రమాలు చేస్తున్నారని, ఈ క్రమంలోనే ప్రమాదం జరిగిందని తెలుస్తుంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మతిస్థిమితం లేని మహిళ బావిలో పడి మృతి

**ప్రజాపక్షం/శంకరపట్నం:** మతిస్థిమితం లేని మహిళ వ్యవసాయ బావిలో దూకి మృతి చెందిన సంఘటన శంకరపట్నం మండలం కాచాపూర్‌లో చోటు చేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు కాచాపూర్ గ్రామానికి చెందిన అబ్బు శకుంతల (58) అనే మహిళ గత కొంతకాలంగా అనారోగ్య, మానసిక సమస్యలతో బాధపడుతోంది. హాస్పిటల్‌లో చూపించి వైద్యం చేయిస్తున్నారు. ఆదివారం తెల్లవారుజామున ఇంట్లో భర్త నిద్రిస్తుండగా శకుంతల బయటకు పోయి కాచాపూర్ శివారులోని వ్యవసాయ బావిలో దూకి మృతి చెందింది. మృతి చెందిన విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని గ్రామస్తుల సహాయంతో వ్యవసాయ బావి నుంచి శకుంతల మృతదేహాన్ని బయటకు తీశారు. పోస్టుమార్టం నిమిత్తం హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతురాలి భర్త సత్యనారాయణ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసుకున్నట్లు కేశవపట్నం ఎస్‌ఐ శేఖర్ రెడ్డి తెలిపారు.

## వృద్ధ మహిళ అదృశ్యం

**ప్రజాపక్షం/గంగాధర:** గంగాధర మండలం మధురానగర్ గ్రామానికి చెందిన పెగూడ మల్లవ్వ అనే వృద్దురాలు అదృశ్యమైన సంఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మధురానగర్ గ్రామానికి చెందిన పెగూడ మల్లవ్వ భర్త నాంపెల్లి అనే వృద్ధ మహిళ శనివారం మధ్యాహ్నం 3 గంటలకు ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఆమె ఆచూకీ తెలియకపోవడంతో ఆమె తమ్ముడు ఈరవేణి రాయమల్లు గంగాధర పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈమేరకు గంగాధర ఎస్‌ఐ బి.వంశీకృష్ణ కేసు నమోదు చేసి వృద్ధ మహిళ కోసం దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

# పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**ప్రజాపక్షం/గొల్లపల్లి:** జగిత్యాల జిల్లా గొల్లపల్లి పట్టణ పద్మశాలి సంఘం ఎన్నికలు ఆదివారం సంఘ భవనంలో నిర్వహించారు. అధ్యక్షులుగా అంకం భూమయ్య, ప్రధాన కార్యదర్శిగా చౌటపల్లి తిరుపతి (బట్టల), ఉపాధ్యక్షులుగా గాజెంగి హనుమాన్లు, హోరహోరిగా సాగిన ఎన్నికలలో విజయం సాధించారు. కోశాధికారిగా అంకం లక్ష్మీనారాయణ, సహాయ కార్యదర్శిగా చౌటపల్లి రఘునందం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.నూతనంగా ఎన్నికైన సభ్యులచే ఎన్నికల నిర్వహణ కమిటి సభ్యులు ఎనగందుల సుదర్శన్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను పద్మశాలి మండల అధ్యక్షులు కస్తూరి సత్యం ,చందోలి మాజీ సర్పంచ్ అలిశెట్టి రవీందర్, రాపల్లి మాజీ ఎంపీటీసీ కొక్కుల భూమయ్యలు శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో సత్కరించారు . సంఘ అభివృద్ధికి పాటుపడుతూ సంఘ సభ్యులకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని ఈ సందర్భంగా నూతన కార్యవర్గానికి సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు చౌటపల్లి తిరుపతి, మాజీ కోశాధికారి అంకం లింబాద్రి,గూడూరి



రాజన్న,అంకం రవి, ఎనగందుల సాయికృష్ణ, అనుమల్ల జలందర్, ఎనగందుల శంకర్, జక్కుల శ్రీనివాస్,అంకం గణేష్,అంకం సతీష్, ఎల్లే పవన్,ధర్మపురి మల్లేశం సంఘ సభ్యులు యువకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన జెడ్పిహెచ్చ్ విద్యార్థి

ప్రజా పక్షం/మల్యాల : అండర్ 15 రాష్ట్ర స్థాయి వాలీ బాల్ క్రీడ పోటీలకు జగిత్యాల జిల్లామల్యాల జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థి ఇ.శివకుమార్ ఎంపికైనట్లు ప్రదానోపాద్యాయుల్ అనుపమ తెలిపారు. ఆదివారం జగిత్యాల మినీ స్టేడియం లో జరిగిన జిల్లాస్థాయి అండర్ 15 వాలీబాల్ ఎంపిక పోటీలలో పాల్గొని ప్రతిభ కనబరిచి ఈ నెల 18,19 తేది లలో రంగారెడ్డి జిల్లాలో ఇబ్రాహింపట్నంలో జరగబోయే రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీల్లో పాల్గొంటాడని ఆమె తెలిపారు. ఈ మేరకు పిడి విశ్వ ప్రసాద్ ను, ఎంపికైన విద్యార్థిని ప్రధానోపాధ్యాయులు, ఉపాద్యాయులు అభినందించారు.

## యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

**ప్రజాపక్షం/గొల్లపల్లి:** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో శ్రీ మల్లికార్జున యాదవ సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా అంబరానంటిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఈ కార్యక్రమంలో ఒగ్గుడోలు కళాకారుల విన్యాసాలతో డీజే చప్పులతో,చిన్నారులు శ్రీకృష్ణుడు గోపికల వేషధారణ ఆలరించి కోలాటాలతో చిన్నారు చేసిన నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి .వైభవంగా ఒగ్గు కళాబృందాలు డీజే చెప్పులతో ఇంటింటికి మహిళా మణులు మంగళ హారతులతో యాదవ సంఘం భవనం నుండి శ్రీకృష్ణుని ఊరోగింపుతో యాదవ కుల బాంధవులు మరియు గ్రామ ప్రజలు ఆహ్లాదకరమైన వాతావరణంలో సంతోషంగా అందరూ కలిసి బస్టాండ్ వద్దకు వచ్చి ఉట్టి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షులు సందవేని గంగయ్య యాదవ్,ఉపాధ్యక్షులు సందవేని సతీష్ యాదవ సంఘం సభ్యులు, గ్రామ ప్రజలు ప్రజా ప్రతినిధులుచఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన



**ప్రజాపక్షం / సారంగాపూర్ :** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలంలోని లచ్చక్కపేట గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు లబ్దిదారులు దారు తిరుపతి ఇంటి నిర్మాణానికి మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి ఆదివారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఈ విధంగానైతే రాజకీయాలకు అతీతంగా అర్హత ప్రాతిపదికన స్యాచిరేషన్ ప్రాతిపదికన ఇండ్లు లేని నిరుపేద వర్గాల వారిని అందరిని వారికి గృహ నిర్మాణ సదుపాయం కల్పించాలని ఆలోచనతో నిర్మాణ కార్యక్రమాన్ని అమలు చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన గత దశాబ్ద కాలం ఒక విధంగా చెప్పాలంటే గృహ నిర్మాణ శాఖనే కనుమరుగు అయింది హౌసింగ్ అమలు చేయడం ఒక అంశం అయితే గత ప్రభుత్వం గృహ నిర్మాణ శాఖనే రద్దు చేసింది. అప్పుడు ఎన్నికల ముందు జనంలో ఉన్న వ్యతిరేకత దృష్టిలో ఉంచుకుని 3లక్షల రూపాయలతో ఇంటి నిర్మాణానికి సహాయం అందిస్తున్నామని పత్రాలు అందజేశారు. 3లక్షల రూపాయలు మంజూరు పత్రాలు గత ప్రభుత్వంలో కేవలం ప్రకటనలకే పరిమితం అయ్యాయి. రాష్ట్రంలో తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడం ఇందిరమ్మ రాజ్యం స్థాపనలో భాగంగా అర్హులైన నిరుపేద వర్గాలను అందరిని గుర్తిస్తూ ప్రతి నియోజకవర్గంలో 3500 ఇండ్లు నిర్మాణం చేపట్టే విధంగా పారదర్శకంగా అధికారులతో పరిశీలింప చేసి అర్హులను గుర్తింపజేసి ప్రతి మండలంలో ముందుగా పైలట్ ప్రాజెక్టుగా ఎంచుకుని గృహ నిర్మాణాలు సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందో ఇప్పుడు నియోజకర్గం అంత ఇల్లు లేని వారికి 3500 లబ్దిదారులను గుర్తించి 5లక్షల రూపాయలతో ఇల్లు మంజూరు చేయడం జరుగుతుంది. 202526 సంవత్సరంలో రాష్ట్రంలో ప్రభుత్వం 4లక్షల పై చిలుకు ఇంటి నిర్మాణ కార్యక్రమాలు పూర్తి చేయడం జరుగుతుంది. ఈ 3సంవత్సరాల పదవీ కాలం ముగిసేసరికి రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేదలు అందరూ ఒక ఇంటి వారిని చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తుందని గత ప్రభుత్వం 3లక్షల ఇంటి నిర్మాణానికి అంచనా వేస్తే పెరిగిన అంచనాలకు అనుగుణంగా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మరో రెండు లక్షలు పెంచి 5లక్షల రూపాయల ఇంటి నిర్మాణ కార్యక్రమం అమలు చేసింది. మొదటి విడతగా 3500 మంజూరు చేసుకున్నాం మళ్లీ దశలవారీగా అందరికి ఇల్లు నిర్మాణం చేయడం జరుగుతుంది. లబ్దిదారులు అందరూ త్వరితగతిన పూర్తి చేసుకోవాలి. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంౢడ రామచంద్రారెడ్డి, బేతి శంకర్ రెడ్డి, మాలెపు సుధాకర్, ఆకుల రాజిరెడ్డి, రామడుగు రవి, ఎం.డి. ఖయ్యూం, కాలగిరి సత్యనారాయణ రెడ్డి, కొక్కు గంగారాం, డా. శంకర్, మాజీ సర్పంచ్ దమ్మ రాజయ్య, ఆరికెల్ల ప్రశాంత్, బేర మహేష్, కాంగ్రెస్ కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## వరద కాలువ ప్రాంత పరిసరాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం:** విస్తారంగా కురుస్తున్న వర్షాలతో శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో భారీగా వరద నీరు వస్తుండడంతో ఆదివారం శ్రీరాం సాగర్ ప్రాజెక్టు గేట్లను ఎత్తి ఇందిరమ్మ వరద కాలువలోకి అధికారులు నీళ్లను వదిలారని జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండల పరిధిలోని రాజేశ్వర్ రావు పేట శివారులోని వరద కాలువ పరిసర ప్రాంతాలలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అలాగే పశువుల కాపర్లు, గొర్ల కాపరులు, మత్స్యకారులు, రైతులు పరిసర గ్రామాల ప్రజలు వరద కాలువను దాటే ప్రయత్నాలు చేయవద్దని ఎస్ఐ అనిల్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

## బంజారా సంప్రదాయాలు కాపాడుకుందాం

**ప్రజాపక్షం/ఆసిఫాబాద్:** జాతి ఐక్యమత్యంతో ఉన్నప్పుడే మన సంప్రదాయాలను, హక్కులను కాపాడుకోగలమని జిల్లా సంత్ సేవా లాల్ మహారాజ్ జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు బాధవత్ శివ ప్రసాద్ నాయక్ అన్నారు. ఆదివారం ఆసిఫాబాద్ మండలం కోసారా భవాని నగర్‌లో జరిగిన తీజ్ ఉత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన బంజారా సంప్రదాయం ప్రకారం శ్రీ సంత్ సేవా లాల్ మహారాజ్, జగద్ధంబా దేవిలకు ప్రత్యేక పూజలు చేశారు. అబంజారా జాతి ప్రజలు ఐక్యమత్యంగా ఉండి, తమ సంప్రదాయాలను భావితరాలకు అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన గ్రామస్థులతో కలిసి సంప్రదాయ నృత్యం చేశారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ మాజీ ఎంపీపీ ఇందులాల్ నాయక్, స్థానిక నాయకులు ఇస్లావత్ అంబారావు, రఘునాథ్, మెర్ చంద్, పాల్గొన్నారు.

## పోగుట్టుకున్న మొబైల్ ఫోన్ అప్పగింత

**ప్రజాపక్షం/మల్యాల:** పోగుట్టుకున్న మొబైల్ ఫోన్ ను సీ ఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి బాధితుడికి ఎస్సై నరేష్ కుమార్ ఆదివారం మల్యాల ఠాణా లో అందించారు. వివరాల్లోకి జగిత్యాల జిల్లా మల్యాల మండలం తక్కళ్లపెల్లి గ్రామానికి చెందిన గుండా చందు రెండు నెలల క్రితం తక్కళ్లపెల్లి గ్రామం లో ఒక ఫంక్షన్ కు వెళ్ళినపుడు అక్కడ తన మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నాడు. వెంటనే అతడుమల్యాల పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేయగా , పోలీసులు సిఇఐఆర్ పోర్టల్ లో వివరాలు నమోదు చేసి ఫోన్ నిట్రాక్ చేసి వెతికి పట్టుకోని బాధితుడికి అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎవరైనా సెల్ ఫోన్ పోగొట్టుకున్న,దొంగతనానికి గురయిన ఫోన్ వివరాలు సీఈఐ అర్ పోర్టల్ లో నమోదు చేసుకోవాలని,ఈ పోర్టల్ ద్వారా మొబైల్ తిరిగి పొందే అవకాశం ఉందని ఎస్సై సూచించారు.

## కారుకు నిప్పు అంటించిన గుర్తు తెలియని వ్యక్తులు

**ప్రజాపక్షం/గంగాధర:** గంగాధర మండలంలోని మధురానగర్‌లో కారుకు నిప్పు అంటించిన సంఘటన చోటు చేసుకుంది. మండలంలోని మధురానగర్‌కు చెందిన మోతె శ్రీహరి రెడ్డి అనే వ్యక్తి తన కారును ఇంటి పక్కన పార్కింగ్ చేశాడు. శనివారం రాత్రి 11.30 గంటల ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తులు అతని కారుకు నిప్పంటించి వెళ్లిపోయారు. కారు యజమాని మంటలను గమనించి అట్టి వెంటనే ఆర్పి వేసి పోలీసులుకు సమాచారం అందించారు. శ్రీహరిరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వంశీకృష్ణ తెలిపారు.

# 23 ఏళ్లుగా వినాయక విగ్రహాల తయారీ

**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ రూరల్ :** హిందువులు అత్యంత ఇష్టంగా జరుపుకునే పండుగల్లో ముఖ్యమైన పండుగ వినాయక చవితి పండుగ. తొలి పూజను అందుకునే గణనాథుడు పుట్టిన రోజుని వినాయక చవితిగా, పిల్లలు, పెద్దలు అత్యంత ఘనంగా జరుపుకున్నారు. ఏ పని మొదలు పెట్టినా ఎటువంటి విఘ్నాలు, ఆటంకాలు లేకుండా జరగాలని మొదటి పూజను గణపయ్యకు చేస్తారు. వినాయక చవితికి గల్లీ గల్లీలో మండపాలు ఏర్పాటు చేసి వినాయకుడి విగ్రహాన్ని ప్రతిష్టించి అంగరంగ వైభవంగా పూజలు చేస్తూ నవరాత్రి ఉత్సవాలను జరుపుతారు. మండపాలలో ప్రతిష్టించే గణపతి సహజ రంగులు వేసి తయారు చేయడం వలన పర్యావరణ పరిరక్షణ అవుతుంది.





**23 ఏళ్లుగా వినాయక విగ్రహాల తయారీ**

కాగజ్‌నగర్ మండలం చింతగూడ గ్రామానికి చెందిన 28 ఏళ్ల గౌత్రే విక్రమ్ అనే యువకుడు గత 23 ఏళ్లుగా బంక మట్టితో, సహజ సిద్ధగా లభించే రంగులతో వినాయక విగ్రహాలను తయారు చేస్తున్నాడు. చదివింది 10వ తరగతి అయినా వినాయకులు చేయడంలో అదుర్స్ పనిపించుకుంటున్నాడు. చిన్నతనం నుండే విగ్రహాల తయారీపై ఆసక్తి పెంచుకున్నాడు. ప్రతీ సంవత్సరం ఆర్డర్‌ను బట్టి 5 నుండి 20 ఫీట్ల వరకు విగ్రహాలను తయారు చేస్తాడు. ఆ యువకుడు చేసిన విగ్రహాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుండడంతో ప్రజలు ముందే ఆర్డర్ చేస్తుకుంటున్నారు. శివుని ఆకారం, బాల గణేష్, కొబ్బరి కాయల మీద, రాముడి రూపంలో హన్మంతుడి పై, రామ సేతువు ఆకారంలో ఇలా అనేక రకాలుగా వినాయక విగ్రహాలను తయారు చేస్తున్న విక్రమ్ పలువురని మన్ననలు పొందుతున్నాడు. యువకుడు విక్రమ్ ప్రతిభను మెచ్చుకుని పలువురు అభినందిస్తున్నారు.

**వినాయక చవితికి సిద్ధమవుతున్న గణపయ్య విగ్రహాలు...**

వినాయక చవితి ఉత్సవం దగ్గర పడుతుండడంతో విక్రమ్ చేసిన గణపయ్య విగ్రహాలు తుది మెరుపులు దిద్దుతున్నారు. ఈ ఏడాది 5 ఫీట్ల నుండి 20 ఫీట్ల మట్టి గణపతి విగ్రహాలను తయారు చేస్తున్నాడు. 20 రకాల డిజైన్లతో కూడిన విగ్రహాలు తయారు చేస్తున్నట్లు విక్రమ్ తెలిపారు. ఇక్కడ తయారు చేసిన విగ్రహాలను చింతగూడ కోయవాగు, ఈస్‌గాం, కాగజ్‌నగర్, ఆసిఫాబాద్, తదితర ప్రాంతాల వారు కొనుగోలు చేస్తున్నారు. వినాయక విగ్రహాలను కాగజ్‌నగర్ పట్టణంతో పాటు ఇతర ప్రాంతాల వారు ఆర్డర్ ఇస్తున్నట్లు తెలిపారు. విక్రమ్ ప్రతీ ఏటా చింతగూడ గ్రామంలో శ్రీ బాల గణేష్ మండలిలో తాను తయారు చేసిన గణనాథుడిని ప్రతిష్టించి పూజలు చేస్తుంటాడు.



**23 ఏళ్లుగా వినాయక విగ్రహాలు తయారు చేస్తున్న : గౌత్ర విక్రమ్, చింతగూడ**

23 ఏళ్లుగా మట్టి వినాయకుడి విగ్రహాలు తయారు చేస్తూ చింతగూడ గ్రామంలో శ్రీ బాల గణేష్ మండలిలో విగ్రహాన్ని ప్రతిష్టించి పూజిస్తున్న. చిన్నప్పటి నుండే విగ్రహాలు చేయడంపై ఆసక్తి ఉంది. ఈ ఏడాది 5 నుండి 20 ఫీట్ల వరకు వివిధ డిజైన్లలో రాముడి రూపంలో మట్టి వినాయక విగ్రహాలను తయారు చేస్తున్న. హన్మంతుడిపై, రామ సేతువు ఆకారంతో పాటు ప్రత్యేకంగా ఆకర్షించేలా వినాయక విగ్రహాలను ఆర్డర్‌పై తయారు చేస్తున్న.



## జాఫ్రాపూర్ బ్రిడ్జిని పరిశీలించిన ఎస్పీ

**ప్రజాపక్షం/సోన్ :** నిర్మల్ జిల్లా అంతట కురుస్తున్న భారీ వర్షాల వల్ల స్వర్ణ ప్రాజెక్టులు గేట్లు ఎత్తడంతో జాఫ్రాపూర్ బ్రిడ్జి పై నుండి నీరు ప్రవహిస్తుంది. దీనిని పరిశీలించడానికి జిల్లా ఎస్పీ జానకి షర్మిల,అడిషనల్ ఎస్పీ రాజేస్ మీనా తో కలిసి ఆదివారం జాఫ్రాపూర్ బ్రిడ్జిని పరిశీలించారు. ఏలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆదేశాల మేరకు సోన్ ఎస్సై గోపి ఆధ్వర్యంలో శనివారం రాత్రి నుండి పోలీస్ సిబ్బంది మాదాపూర్,జాఫ్రాపూర్ బ్రిడ్జిల వద్ద ప్రహర కాస్తూ రక్షణ చర్యలు చేపట్టింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చేపల వేటకు వెళ్లరాదని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

## ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

### మాజీ ఎంపిటిసి పోతన్న యాదవ్

**ప్రజాపక్షం/ముధోల్ :** పేరుకే నియోజకవర్గ కేంద్రం అయి కనీస మౌలిక వసతులు లేని ఘనత ముధోల్‌కు ఉంది. ఉన్నతాధికారులు,ప్రజాప్రతినిధుల చిన్నచూపుతో నియోజకవర్గ కేంద్రం ఇప్పటికే అన్ని రంగాల్లో వెనుకబడి ఉంది. అతి ప్రాముఖ్యమైన ఆధార్ కేంద్రం లేక గత కొన్ని నెలలుగా ముధోల్ నియోజకవర్గ, మండల ప్రజలకు ఆధార్ సేవలు అందక తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నందున ఉన్నతాధికారులు స్పందించి త్వరితగతిన నియోజకవర్గ కేంద్రంలో ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ముధోల్ మాజీ ఎంపిటిసి పోతున్న యాదవ్ ఒక ప్రకటనలో కోరారు. ప్రతి పౌరునికి ఆధార్ తప్పనిసరిగా మారిన నేటి పరిస్థితుల్లో ఆధార్ సేవలు కల్పించకపోవడం ప్రజలకు ఇది సమస్యగా మారిందన్నారు. ఆధార్ కార్డు కలిగి ఉంటేనే ఏదైనా లేని యెడల పుట్టిన చిన్న పిల్లలకు అంగన్వాడీ సెంటర్లో అందాల్సిన లబ్ది సైతం పొందడం కష్టమని పేర్కొన్నారు. ముధోల్ లో ఒక్క ఆధార్ కేంద్రం లేకపోవడంతో మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు సేవలు స్తంభించిపోయాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ప్రజలు ఇబ్బందుల్ని పరిగణలోకి తీసుకుని త్వరితగతిన ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి మండల ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు.

## ఘనంగా అన్నా బహుసాటే జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/తానూర్ :** లోక్ షాయర్ సాహిత్య సామ్రాట్ అన్నా బహుసాటే 105వ జయంతి వేడుకలను ఆదివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ తాడేవార్ విట్టల్,మాధవ్ రావ్ పటేల్,హెచ్ పుండ్లిక్,శివాజీ పటేల్,సోంనాథ్,దేవిదాస్ పటేల్,ఎస్ఐ జుబేర్, జయంతి అధ్యక్షుడు దత్తు,ఉప అధ్యక్షుడు గోవింద్,గయేక్వాడ్ సాయినాథ్ బాలాజీ,కాంతి సేనా ఫోర్స్,జయంతి కమిటీ,గ్రామ కమిటీ సభ్యులతో కలిసి జెండా ఆవిష్కరణ చేసి,సాటే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,కుల వివక్ష నిర్మూలన కోసం నిరంతరం పోరాడిన మహా యోధుడని,నేటి యువత మహనీయులను ఆదర్శంగా తీసుకొని,వారి అడుగుజాడల్లో నడవాలన్నారు.

## ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ లీలాను

# తక్షణమే విధుల నుంచి తొలగించాలి

### ఆదివాసీ నాయకుల డిమాండ్

**ప్రజాపక్షం / ఆర్మూర్ :** మునిసిపల్ పట్టణ శివారులో గల పెర్కిట్ బీమన్న కళ్యాణ మండపంలో జిల్లా ఆదివాసి నాయక్‌పోడ్ సేవాసంఘం జిల్లా అధ్యక్షుడు గాండ్ల రాంచందర్, ఉద్యోగ సేవా సంఘం అధ్యక్షుడు పుట్ట రాజేశ్వర్ ఆధ్వర్యంలో ఆదివారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథి, గౌరవ అధ్యక్షుడు బండారు బోజన్న ఉద్యోగుల సేవా సంఘం ముఖ్య సలహాదారుడు సాయన్న డిప్యూటీ సిఇఒ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో ఉన్న ఆదివాసం నాయక్‌పోడ్ విద్యార్థులకు మొన్న హైదరాబాద్ ట్రైబల్ వెల్ఫేర్ కార్యాలయంలో సుమారు 15 మంది ఆదివాసీ నాయక్‌పోడ్ విద్యార్థులు బిఇడి కౌన్సిలింగ్ కోసం హాజరయ్యారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేసే ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ ప్రత్యేకంగా ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ఉన్న విద్యార్థులకు, కులం పేరుతో, కుల ఆచారాలు, సంప్రదాయాలు, తాత, ముత్తాతల ఇంటి పేర్లు, గోత్రాల గురించి జిల్లాలో ఉన్న ఆదివాసి నాయక్‌పోడ్ కులానికి సంబంధించని అనేక ప్రశ్నలతో వారిని ఉక్కిరిబిక్కిరి చేసిన బంజారా తెగకు చెందిన అధికారి లీలా బిఇడి కౌన్సిలింగ్ మొదటి విడత సీట్స్ రాకుండా తికమక ప్రశ్నలు అడిగి భయభ్రాంతులకు గురిచేస్తున్నందున ఆదివాసి నాయకులు తీవ్రంగా ఖండించారు.

నాయక్‌పోడ్ కులం మీద కక్ష కట్టి ఆమె ఈ విధంగా వివరిస్తుందని వారు వాపోయారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడు సుంకరి మోహన్ సంతానమైన భవ్యశ్రీని మీరు ఎస్‌టి కులానికి చెందిన వారు కాదని కావాలని అధికారి లీల ఇలా భయభ్రాంతులకు గురిచేస్తుందని వారు వాపోయారు. ఆ అధికారి పద్ధతి మార్చుకోకపోతే రాబోయే రోజుల్లో విద్యార్థులతో కలిసి జిల్లా బాడీ, ఉద్యోగుల బాడీ ముఖ్యమైన సంఘ నాయకులతో హైదరాబాద్ వెళ్లి ట్రైబల్ వెల్ఫేర్ కమిషనర్, రాష్ట్ర గిరిజన శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, నిజామాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్కను కలిసి బిఈడి కౌన్సిలింగ్‌లో జరుగుతున్న అన్యాయం గురించి వివరించడం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసులో ఉన్న అధికారులు జిల్లాలో ఉన్న ఆదివాసి నాయక్‌పోడ్ విద్యార్తులకు న్యాయం చేయాలని లేనియెడల పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించడం జరుగుతుందని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆదివాసి ముఖ్య నాయకుల తదితరులు పాల్గొన్నారు.

# అందరూ సహనాన్ని అలవర్చుకోవాలి

### నిర్మల్ జిల్లా అధ్యక్షుడు భక్కీ భాస్కర్

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవనంలో శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని యాదవ ఉపాధ్యాయ ఉద్యోగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అదివారం శ్రీకృష్ణ జాన్మష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా శ్రీకృష్ణ పూజను శాస్త్రోక్తంగా నిర్వహించారు. చిన్నారులు శ్రీకృష్ణ గోపికల వేషాలను వేసి నృత్యాలను చేశారు. మహిళలు కోలాటాలు వేశారు. ఉట్టిని కొట్టే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడవ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు భక్కీ భాస్కర్, గౌరవ అధ్యక్షుడు భూమన్న యాదవ్ మాట్లాడుతూ శ్రీకృష్ణ లీలలు అమోఘమని, వారి మార్గము అనుచర నియమని,అందరూ వారి సహనాన్ని అలవర్చుకొని ముందుకెళ్లాలని తెలియజేశారు. శ్రీకృష్ణుడు భగవద్గీత ద్వారా ప్రపంచానికి గురువయ్యాడని పేర్కొన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన యాదవ విద్యార్థిని,విద్యార్థులను,ఉద్యోగులను,పదవి విరమణ పొందిన ఉద్యోగ ఉపాధ్యాయులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఏవ ప్రధాన కార్యదర్శి లక్ష్మి పతి,ఆర్థిక కార్యదర్శి ఎంసి నర్సయ్య,సభ్యులు కె.గణేష్,వి.నర్సయ్య,అంకం గంగాధర్,రాజమహేందర్,కుర్ర శేకర్,మహిళలు సుజాత,సుగుణ,వసుంధర,భాగ్యలక్ష్మి ,హేమలత,తదితరులు పాల్గొన్నారు.




## 42 శాతం బిసి రిజర్వేషన్ అమలు కోసం ‘చలో రాజ్ భవన్ ముట్టడి’

### ఆమ్ ఆద్మీ పార్టీ నిర్మల్ జిల్లా కన్వీనర్ సయ్యద్ హైదర్

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** 42 శాతం బిసి రిజర్వేషన్ అమలు కోసం ఆమ్ ఆద్మీ పార్టీ సోమవారం తలపెట్టిన చలో రాజ్ భవన్ ముట్టడిని విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లాకు అధ్యక్షుడు సయ్యద్ హైదర్ కోరారు. పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ,42 శాతం బిసి రిజర్వేషన్ విషయంలో కాంగ్రెస్, బిజెపిలు అనుసరిస్తున్న వైఖర్లపై మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం చేతిలో గవర్నర్ కీలుబొమ్మగా వ్యవహరించడం సరికాదన్నారు. రాష్ట్ర అసెంబ్లీలో ఆమోదించిన 42 శాతం బిసి రిజర్వేషన్ బిల్లును గవర్నర్ ఆమోదించకుండా రాష్ట్రపతికి పంపించడం దుర్మార్గమన్నారు.42 శాతం బీసీ రిజర్వేషన్ ఆమోదం కోసం తలపెట్టిన చలో రాజ్ భవన్ కార్యక్రమానికి బిసి నాయకులు సంఘాలు మేధావులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వినోద్,జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్,జిల్లా కోశాధికారి అబ్దుల్ సాదిక్,తదితరులు పాల్గొన్నారు.



## పారిశుద్ధ్య పనులు నిర్వహించిన అధికారులు

**ప్రజాపక్షం/దిలావర్‌పూర్ :** అధిక వర్షాల కారణంగా దిలావర్పూర్,కాల్వ గ్రామంలో డ్రైనేజీల నుండి రోడ్ల పైకి మురుగునీరు రావడంతో ఆదివారం రోజున ఎంపీడీఓ అరుణ రాణి,ఎంపీ ఓ.గోవర్ధన్ గ్రామాలలో పర్యటించి మురికి కాల్వలో నిండిన పూడికలు తీయించి శుభ్రం చేయించడం జరిగింది.దోమలు మురికి కాలువలో ఉండకుండా బ్లీచింగ్ పౌడర్ చల్లి మురికి కాలువల వెంబడి ఫ్లాగ్గింగ్ స్ప్రే చేయడం జరిగింది.గ్రామాలలో ఇక్కడ మురికి నీరు నీళ్ల ఉండకుండా తగు చర్యలు తీసుకోవాలని మురికి నీళ్ళు నిల్వ ఉన్నట్లయితే దోమల బెడద ఎక్కువై అంటు వ్యాధులు డెంగ్యూ,జ్వరాలు రావడం జరుగుతుందని ప్రత్యేక శ్రద్ధ వహించాలని పంచాయతీ కార్యదర్శులు తెలపడం జరిగింది.





## నిర్మల్ పట్టణంలో ఎస్పీ పర్యటన

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** గత రాత్రి నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో, జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల నిర్మల్ పట్టణంలోని జి.ఎన్.ఆర్ కాలనీని పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె కాలనీవాసులతో మాట్లాడారు. ప్రజలు వర్షాల కారణంగా జాగ్రత్తగా ఉండాలని, ఏవైనా సమస్యలుంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ సూచించారు.అత్యవసర పరిస్థితుల్లో ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు.రాబోయే రెండు రోజులు కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉందని ఎస్పీ తెలిపారు.పాత ఇళ్లు, గుడిసెల్లో ఉంటున్నవారు అప్రమత్తంగా ఉండాలని ఆమె కోరారు.సిద్దాపూర్ వాగు పరివాహక ప్రాంత ప్రజలు పశువుల కాపరులు అటువైపు వెళ్లవద్దని ఎస్పీ హెచ్చరించారు.గ్రామాల్లో పరిస్థితులను పర్యవేక్షించడానికి బ్లూ కోల్ట్స్,పెట్రో కార్ల సిబ్బంది నిరంతరం గస్తీ నిర్వహించాలని ఆదేశించారు. ఈ పర్యటనలో ఎస్పీతో పాటు ఏఎస్పీ రాజేష్ మీన,పట్టణ,రూరల్ ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## యోగాబృదం అధ్వర్యంలో మెగా వైద్య శిబిరం

**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** యోగా బృందం అధ్వర్యంలో ఆదివారం నాడు మండల కేంద్రంలోని సరస్వతి విద్యా మందిర్ పాఠశాలలో ఆర్మూర్‌కు చెందిన లైఫ్ ఆసుపత్రి సహకారంతో ధన్వంతరి విజయ యాత్ర3లో భాగంగా మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ విశ్రాంత జిల్లా వైద్యాధికారి డాక్టర్ బసంత్ రెడ్డి హజరయ్యారు.ఈ కార్యక్రమంలో యోగా సభ్యులు 55 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా లైఫ్ ఆసుపత్రి వైద్యుడు భానురామగిరి మాట్లాడుతు ప్రాణపాయ స్థితిలో ఉన్న వారికి రక్తం చాలా అవసరపడుతుందన్నారు. ఆలా రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన యోగా బృందం సభ్యులను అభినందించారు.ఈ కార్యక్రమంలో యోగా బృదం సభ్యులు అనంతరావ్, రమేష్, భూపాల్, జె.శ్రీనివాస్, లింబాద్రి, బాపురావ్, శివకుమార్ తదితరులు పాల్గోన్నారు.




## ఘనంగా అన్నా బహుసాటే జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/తానూర్ :** లోక్ షాయర్ సాహిత్య సామ్రాట్ అన్నా బహుసాటే 105వ జయంతి వేడుకలను ఆదివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ తాడేవార్ విట్టల్, మాధవ్ రావ్ పటేల్,హెచ్ పుండ్లిక్,శివాజీ పటేల్, సోంనాథ్,దేవిదాస్ పటేల్,ఎస్ఐ జుబేర్, జయంతి అధ్యక్షుడు దత్తు,ఉప అధ్యక్షుడు గోవింద్,గయేక్వాడ్ సాయినాథ్ బాలాజీ, కాంతి సేనా ఫోర్స్,జయంతి కమిటీ,గ్రామ కమిటీ సభ్యులతో కలిసి జెండా ఆవిష్కరణ చేసి,సాటే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,కుల వివక్ష నిర్మూలన కోసం నిరంతరం పోరాడిన మహా యోధుడని,నేటి యువత మహనీయులను ఆదర్శంగా తీసుకొని,వారి అడుగుజాడల్లో నడవాలన్నారు.



## ఆలయ నిర్మాణానికి విరాళం

**ప్రజాపక్షం/ఖానాపూర్ రూరల్ :** ఖానాపూర్ మండలం గోసంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ముక్తినాథ వైద్యనాదేశ్వరాలయం నిర్మాణాభివృద్ధికి ఆ గ్రామానికి చెందిన కరిపే రాజ్ కుమార్ 50 వేల రూపాలయ విరాళం అందజేశారు.ఆ విరాళాన్ని గ్రామస్థుల అధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా గ్రామస్థులు కరిపే రాజ్ కుమార్ సేవా భావాన్ని కొనియాడారు.ఆలయ కమిటీ సభ్యులు,గ్రామస్థులు పాల్గొన్నారు.



## కుంటాలలో కృష్ణాష్టమి వేడుకలు

**ప్రజాపక్షం/కుంటాల :** శ్రీ కృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని ఆదివారం మండలంకేంద్రంలో వివిధ కాలనీలలో చిన్నారులు రాధకృష్ణుని వేషాధరణతో అలరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను గోపిక,కృష్ణులుగా అలకరించి స్థానిక దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చిన్నా పెద్దా అనే తేడా లేకుండా అందరూ ఉట్టి కొట్టెందుకు పోటీ పడ్డారు.స్థానిక ప్రాచీన శ్రీ కృష్ణ ఆలయం నుండి పల్లకి సేవ ప్రారంభమై గ్రామంలోని పలు వీధులు మీదుగా కొనసాగింది.దాత అట్వోలి కిష్టయ్యరుక్మిణి,సంజీవ్ కుమార్ప్రభ, కుటుంబ సభ్యులు భక్తులకు అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు,తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మహాసభ

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** భారతీయ గ్రామీణ కర్మాచారి సంగ్ నిజామాబాద్ డివిజన్ మొదటి మహాసభ ఆర్ఎస్ఎస్ భవన్ నిజామాబాద్లో ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నామన్నారు. ఇందులో బిఎంఎస్ గ్రూప్ సి తెలంగాణ కార్యదర్శి లక్ష్మీ నారాయణ, అధ్యక్షులు ఎం.కిషోర్, అసిస్టెంట్ సర్కిల్ సెక్రటరీ లింబాద్రి, అసిస్టెంట్ ప్రెసిడెంట్ కె.శ్రీనివాస్, డివిజనల్ సెక్రెటరీ బి.సాయిరెడ్డి, జీడీఎస్ సర్కిల్ సెక్రెటరీ వినయ్ సుధీర్, బిఎంఎస్ జిల్లా అధ్యక్షుఉల స్వామికుమార్ పాల్గొన్నారు. కార్యక్రమంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నామన్నారు. అధ్యక్షులుగా చంద్రశేఖర్, కార్యదర్శిగా వేణుగోపాల్, కోశాధికారిగా దేవరాజులను ఎన్నుకున్నామన్నారు.

### మహిళ, పురుషుల బాల్‌బ్యాడ్మింటన్ క్రీడా పోటీలకు

# ఉమ్మడి నిజామాబాద్ జిల్లా జట్ల ఎంపిక



**ప్రజాపక్షం/నిజామాబాద్ :** ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ సంఘం ఆధ్వర్యంలో జిల్లా మహిళ, పురుషుల క్రీడాకారుల ఎంపికలను జిల్లా క్రీడా మైదానంలో నిర్వహించగా ఎంపికలకు ఉమ్మడి జిల్లాల నుండి క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ ఎంపికలకు ముఖ్యఅతిథిగా జిల్లా డివైఎస్ఓ పవన్‌కుమార్ విచ్చేసి క్రీడాకారులను పరిచయం చేసుకుని మాట్లాడారు. తాను కూడా మొదట బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారున్ని, బాల్ బ్యాడ్మింటన్ క్రీడల్లో ఎన్నో పతకాలు సాధించానని గుర్తుచేసుకున్నారు. క్రీడాకారులు జరగబోయే రాష్ట్రస్థాయి క్రీడల్లో మంచి ప్రతిభ కనబర్చి జిల్లాకు మంచి పేరు తీసుకరావలని క్రీడాకారులకు తెలిపారు. జిల్లా బాల్ బ్యాడ్మింటన్ సంఘం ప్రధాన కార్యదర్శి శ్యామ్ మాట్లాడుతూ బాల్ బ్యాడ్మింటన్ క్రీడకు పూర్వ వైభవం తీసుకొచ్చేలా జిల్లా సంఘం కృషి చేస్తుందని రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో పతకాలు సాధిస్తుందని, జిల్లా క్రీడా మైదానంలో బాల్ బ్యాడ్మింటన్ కోర్టుకు స్థలాన్ని కేటాయించాలని జిల్లా క్రీడాభివృద్ధి అధికారికి తెలియజేశామన్నారు. జిల్లా సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన డివైఎస్ఓ పవన్ శాలువతో సన్మానించామన్నారు. ఎంపికైన క్రీడాకారులకు శిక్షణ శిబిరాన్ని నిర్వహించి తుది జట్టును ఎంపిక చేశామన్నారు. ఈనెల 22 నుండి 24 వరకు గోలేటి, కొమరం భీమా ఆసిఫాబాద్ జిల్లాలో జరిగే 71వ రాష్ట్రస్థాయి సీనియర్ మహిళా పురుషుల బాల్ బ్యాడ్మింటన్ క్రీడా పోటీలకు జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారు. ఎంపిక కార్యక్రమంలో జిల్లా బాల్ బ్యాడ్మింటన్ సంఘం ప్రధాన కార్యదర్శి శ్యామ్, కామారెడ్డి జిల్లా కార్యదర్శి కృష్ణమూర్తి, కోశాధికారి రాజేశ్వర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి నాగేష్, కార్యవర్గ సభ్యులు భాగ్యశ్రీ, గీత, సింధూజ, సీనియర్ క్రీడాకారులు ఆనంద్, కార్తీక్, సాయికుమార్, పూజ పాల్గొన్నారు.

# రాష్ట్రంలో బిసిలదే రాజ్యాధికారం




### రాజకీయ లబ్ధి కోసమే కవిత బిసి జపం

### తెలంగాణ శాసనమండలి సభ్యుడు తీర్మార్ మల్లన్న

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది బీసీలదే రాజ్యాధికారమని తెలంగాణ శాసనమండలి సభ్యులు తీర్మార్ మల్లన్న అన్నారు. ఆదివారం నగరంలోని ఒక ప్రైవేట్ హోటల్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాజకీయంగా బీసీలకు అగ్రవర్ణాలు అణగదొక్కే కుట్ర పన్నుతున్నారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలు ఐక్యత చాటాలని అగ్రవర్ణాలను రాజకీయ సమాధి చేయడమే తమ ఏకైక లక్ష్యమన్నారు. 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు అనేది కాంగ్రెస్ పార్టీ నాటకమని, బీసీల రిజర్వేషన్ల పేరిట సిఎం రేవంత్‌రెడ్డి డ్రామా ఆడుతున్నాడన్నారు. బీసీల పట్ల రేవంత్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే రిజర్వేషన్లు సాధించాలని సూచించారు. బీసీలను మరోసారి మోసం చేసేందుకే రేవంత్‌రెడ్డి బీసీ నినాదంతో ఆందోళనకు తెర లేపారని, బీసీలకు రిజర్వేషన్లు సాధిస్తే తాను ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తానని ఉద్ఘాటించారు. బీసీలను మించి రాజకీయ శక్తి మరొకటి లేదన్నారు. ఎమ్మెల్సీ కవితతో తనకి ఎలాంటి విభేదాలు లేవని కానీ ఆమె బీసీ కాదని బీసీ నినాదంతో ఆమెకేం సంబంధమని ప్రశ్నించారు. 2028 ఎన్నికలలో మా ఓట్లు మా సీట్లు అనే నినాదంతో ఎన్నికల్లో పోటీ చేసి బీసీల సత్తా చాటుతామన్నారు. నా ఈ ఉద్యమానికి బీసీ ప్రజలే నన్ను వెనకుండి నడుపుతున్నారి ఈ సందర్భంగా వెల్లడించారు. కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్ సుదగాని హరిశంకర్‌గౌడ్, జానయ్య యాదవ్, సూర్యరావు, శంకర్, రమేష్‌యాదవ్, రమేష్ పటేల్, నరేందర్, సతీష్‌గౌడ్, చంద్రశేఖర్, ప్రవీన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆరునూరైనా ఆర్మూర్ మనదే

### బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

**ప్రజాపక్షం / ఆర్మూర్ :** ఆరునూరైనా ఆర్మూర్ నియోజకవర్గం మనదేనని, అన్నదాతలకు పుట్టిల్లైన ఈ గడ్డ కెసిఆర్ అడ్డా అని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి అన్నారు. నియోజకవర్గంలో ఆదివారం విస్తృతంగా పర్యటించిన జీవన్‌రెడ్డి ఆర్మూర్‌లో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో చర్చించి స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబి జెండా ఎగరేసేందుకు స్పష్టమైన ప్రణాళికతో ముందుకు సాగుతామన్నారు. ఆర్మూర్‌కు శనిలా దాపురించిన కాంగ్రెస్, బిజెపిలతో తాడోపేడో తేల్చుకొని పీడ వదిలిస్తామని ఆయన చెప్పారు. బిఆర్ఎస్ శ్రేణులు స్థానిక యుద్ధానికి సిద్ధంగా ఉన్నారని జీవన్ రెడ్డి తెలిపారు. ఆర్మూర్ నియోజకవర్గంలో మొత్తం 88 గ్రామ పంచాయతీలు, 36 మునిసిపల్ వార్డుల్లో బిఆర్ఎస్ గెలిచితీరాలన్న కసితో పనిచేద్దామని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేసినట్లు ఆయన వెల్లడించారు. కాంగ్రెస్ సర్కారు వైఫల్యాలను ప్రజలకు వివరిస్తామని, పదేళ్లలో ఆర్మూర్ ప్రగతికి తాము చేసిన కృషిని గుర్తుచేస్తామని ఆయన పేర్కొన్నారు. ఆర్మూర్ నియోజకవర్గంలో రూ. 3 వేల కోట్లతో అభివృద్ధి చేశా. బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఆర్మూర్ నియోజకవర్గానికి ఒక్క విద్యుత్ సబ్సిడీలే రూ. 320 కోట్లు వచ్చాయన్నారు. అంబేద్కర్, జగజ్జీవన్ రామ్ చౌరస్తాలను సుందరీకరించాం. సిద్దులగుట్టకు రూ. 20 కోట్లతో ఘాటు రోడ్డు వేయించామన్నారు. ఆర్మూర్‌కు వంద పడకల ఆసుపత్రి సాధించామని, ఈ దవాఖానాలో ఇప్పటికే 25 వేలకు పైగా ఉచిత ప్రసవాలు జరిగి కెసిఆర్ కిట్లు అందించామని ఆయన పేర్కొంటు ఉచిత ప్రసవాల వల్ల ఒక్కొక్కరికి రూ. 50 వేల చొప్పున ఖర్చు తప్పిందన్నారు. అన్ని సామాజిక వర్గాలకు ఫంక్షన్ హాళ్లు నిర్మించామని జీవన్‌రెడ్డి చెప్పారు. బిజెపి ఎమ్మెల్యే ఆర్మూర్‌కు శాపంగా మారారని, అభివృద్ధి, సంక్షేమం గిట్టని బిజెపి, కాంగ్రెస్‌లకు చోటులేదని జీవన్‌రెడ్డి స్పష్టం చేశారు. అవినీతి తప్ప అభివృద్ధి పట్టని ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి, కాంగ్రెస్ ఇన్‌చార్జి వినయ్‌రెడ్డిల ఆగడాలను ప్రజలు భరించే పరిస్థితి లేదన్నారు. ఆర్మూర్ అభివృద్ధికి అణాపైసా తేలేని దద్దమ్మ పార్టీలు కాంగ్రెస్, బిజెపిలు అని ఆయన మండిపడ్డారు. కెసిఆర్ మళ్లీ సిఎం అయ్యేంత వరకు తగ్గేదేలే అని జీవన్ రెడ్డి అన్నారు.

## ఘనంగా శ్రీ విశ్వ హోం వరల్డ్ ఫర్నిచర్ షాప్ ప్రారంభోత్సవం



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండ అలంకార్ జంక్షన్ లో శ్రీ విశ్వ హోం వరల్డ్ ఫర్నిచర్ షాప్ ప్రారంభోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా సంస్థ యజమానులు మాట్లాడుతూ గత సంవత్సరం క్రితం అంబేద్కర్ సెంటర్ లో మొదటి బ్రాంచ్ ని ప్రారంభించామని, ఇప్పుడు అలంకార్ జంక్షన్ లో రెండో బ్రాంచ్ ని ప్రారంభించామని అన్నారు. అభివృద్ధి చెందుతున్న ట్రైసిటీలో కస్టమర్ అభిరుచుల ఆధారంగా ఫర్నిచర్, సోఫా సెట్స్ డిజైన్ చేయడం జరుగుతుందని, అలాగే ఆదివారం తీసుకున్న వారికి 50 శాతం డిస్కౌంట్ కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మరిన్ని బ్రాంచీలు నెలకొల్పాలని తమకు ఆలోచన ఉందని తెలిపారు. సంస్థ యజమానులు పోలా సతీష్ కుమార్, కాసం నమశ్శివాయ, మందం శెట్టి హరిబాబు, బంధుమిత్రులు, కుటుంబసభ్యులు, శ్రేయోభిలాషులు, సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## భీమారంలో జిఎన్ఆర్ సూపర్ మార్కెట్ ప్రారంభం




**ప్రజాపక్షం / హసన్‌పర్తి :** భీమారంలోని ఎస్వీఎస్ కాలేజ్ ఎదురుగా జి.ఎన్.ఆర్ సూపర్ మార్కెట్ ప్రారంభం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జిఎన్ఆర్ సూపర్ మార్కెట్ చైర్మన్ గుండా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలకు అన్ని విధాల నిత్యావసర వస్తువులు అతి తక్కువ ధరలకు అందుబాటులో ఉంటాయని చెప్పారు. అలాగే ఇతర స్టోర్ కన్న నాణ్యత ప్రమాణాలు ఎప్పటికప్పుడు చూసుకుంటూ వచ్చే కస్టమర్లకు నమ్మకంగా బాధ్యత వహిస్తూ, తక్కువ ధరలకు వస్తువు లభించేటట్లు చూసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు, కుడా మాజీ చైర్మన్ సుందర్ రాజ్, ప్రజా ప్రతినిధులు, శ్రేయోభిలాషులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బడే నాగజ్యోతి పరామర్శ

**ప్రజాపక్షం/ములుగు:** తాడ్వాయి మండలంలోని కొడిశాల గ్రామానికి చెందిన మొగిలిపల్లి పద్మ(అంగన్‌వాడీ టీచర్) రోడ్డు ప్రమాదంలో మరణించగా ఆమె దశదిన కార్యక్రమానికి ములుగు జిల్లా బిఆర్ఎస్ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి ఆదివారం హాజరై వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఆమె వెంట తాడ్వాయి మండల అధ్యక్షుడు దండుగుల మల్లయ్య, జిల్లా నాయకులు రామసహాయం శ్రీనివాస్‌రెడ్డి, పోదెం కృష్ణ ప్రసాద్, దిడ్డి మోహన్‌రావు, సామ నాగక్క, ఇరుప విజయ, అర్రెం కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న ఐఫోన్ అప్పగింత

**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** హనుమకొండ నక్కలగుట్ట కు చెందిన ఇందిరా అనే మహిళ షాపింగ్ నిమిత్తం హనుమకొండ చౌరస్తాకు రాగా ఆమె తన లక్ష 30 వేల రూపాయల విలువగల ఐఫోన్ ని పోగొట్టుకున్నది.అనంతరం దీనిపై ఆమె సిఈఐఆర్ పోటల్‌లో నమోదు చేయడమే కాకుండా వెంటనే పోలీసులకి ఫిర్యాదు చేయగా, హనుమకొండ పోలీస్ వారు వెంటనే స్పందించి అట్టి ఫోన్ ని గుర్తించి ఆమెకు అప్పగించడం జరిగింది. ఫోన్ ని గుర్తించి అప్పగించడంలో ప్రతిభ కనబరిచిన క్రైమ్ పార్టీ సిబ్బంది అశోక్, రావుఫ్ లను సిఐ అభినందించారు.

# సమస్యల పరిష్కారానికి ప్రజా పోరాటమే శరణ్యం

ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి
పెద్దారపు రమేష్

**ప్రజాపక్షం/నర్సంపేట:** ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలను పరిష్కరించడంలో, రైతులకు సరిపడా యూరియా అందించడం ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందాయని ప్రజా పోరాటాలు సమస్యలకు పరిష్కారం చూపుతాయని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) నర్సంపేట డివిజన్ కమిటీ సమావేశం గటికే జమున అధ్యక్షతన నర్సంపేట ఓంకార్ భవన్లో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వ్యవసాయంలో రైతులకు కావలసిన ఎరువులు రుణాలు సమకూర్చడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధి ప్రదర్శించకుండా వైఫల్యం చెందాయని, రైతాంగం యూరియా కోసం అష్ట కష్టాలు పడుతున్నారని కొంతమంది దళారులు దొడ్డి దారిన ఎక్కువ ధరకు విక్రయిస్తున్న పట్టించుకునే నాధుడే లేడని ఆవేదన వ్యక్తం చేశారు. పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయకపోవడం వల్ల బ్యాంకర్లు పంట రుణాలు ఇవ్వడానికి నిరాకరిస్తున్నారని, ఉన్నతాధికారులు కలగజేసుకొని రైతులకు పంట రుణాలు ఇప్పించాలని కోరారు. మరోవైపు అధిక వర్షాల వల్ల నీరు నిలిచి దోమలు ఇతర క్రిమి కీటకాలు వ్యాపించి సీజనల్ వ్యాధుల బారిన ప్రజలు పడుతుంటే ముందస్తు తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అధికార యంత్రాంగం పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. గ్రామాల్లో స్థానిక సమస్యలు విలయతాండవం చేస్తున్నాయని తక్షణమే నిధులను కేటాయించి పరిష్కారానికి దారి చూపించాలని డిమాండ్ చేశారు. ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలపై క్షేత్రస్థాయిలో గుర్తించి పోరాటాలను చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజసాయబ్ మాట్లాడుతూ స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరీ చేయాలని రైతులకు సరిపడా యూరియా అందించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 22న ఆర్డీవో కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర నాయకులు కన్నం వెంకన్న, కుసుంబ బాబురావు, నాగెల్లి కొమరయ్య, డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, డివిజన్ నాయకులు కేశెట్టి సదానందం, కలకోట్ల యాదగిరి, దామ సాంబయ్య, బుడిమే సురేందర్, అల్లి సాబ్ ,కర్నే సాంబయ్య, మార్త నాగరాజు, బత్తిని కుమారస్వామి డివిజన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నెక్కొండలో ఊర కుక్కలు బెడద



**ప్రజాపక్షం/నెక్కొండ:**వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో ఊర కుక్కల బెడద తో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ఊరి పొలిమేరలో నిర్వహిస్తున్న దాబాలలోని, మటన్ చికెన్ దుకాణాల్లో నీ మాంస వ్యర్థ పదార్థాలకు అలవాటు పడిన ఊర కుక్కలు గుంపులు గుంపులుగా పట్టణ కేంద్రంలో తిరుగుతున్నాయి. వాహనదారులు పాదచారులు భయం గుప్పెట్లో వారి నిత్య జీవనం సాగిస్తున్నారు. జంతు ప్రేమికులు ఎక్కడున్నారండి అంటున్న ప్రజానీకం, సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకొని మండల కేంద్రం లోని ఊర కుక్కలను నిర్మూలించాల్సిన అవసరంఎంతైనాఉందనిప్రజలు కోరుతున్నారు.

## అమెరికాలో కృష్ణాష్టమి

**ప్రజాపక్షం/నెక్కొండ:**అమెరికాలోని పలు రాష్ట్రాల్లో తెలుగువారు కృష్ణాష్టమి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకున్నారు. భారత న్యాయ వ్యవస్థ నిత్యం చూసే భగవద్గీత నాలపించిన యుగ పురుషుడు శ్రీకృష్ణ భగవానుడి దేవుని భారత కాలమానం ప్రకారం భారతదేశంలో కన్నా 12 గంటల వెనుకకు ఉండే అమెరికా దేశంలో శ్రీకృష్ణ జన్మదినం చికాగో దగ్గర ఇలినొయస్, రాష్ట్రంలోని బ్లూమింటన్ సిటీలో భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన రాణా ప్రతాప్ రెడ్డి



**ప్రజాపక్షం/ఖానాపూర్:**మండలంలోని బుధరావుపేట గ్రామానికి చెందిన దేశగాని సతీష్ జ్యోత్స్నల వివాహా కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఆదివారం ముఖ్య అతిధిగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు రాధారపు అశోక్, జిల్లా కౌన్సిల్ మెంబర్ జల్లి మధు, బిజెవైఎం అధ్యక్షుడు ఆకుల హేమంత్, కొయ్యడి శ్యామ్, షేక్ ఖలీల్, నార్లపురం పాపయ్య, గోపగాని హరి, లింగబత్తుల యాకసాయన్న, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ప్రజాపక్షం/రేగొండ:**1998 1999 లో పదవ తరగతి చదువుకున్న విద్యార్థుల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం మండలంలోని కొడవటంచ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ సమీపంలోని ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. మండలంలోని లింగాల క్రాస్ వద్ద ఉన్న భారతీ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులంతా 26 సంవత్సరాల అనంతరం ఒకచోట కలిసిన సందర్భం అనిర్వచనీయం, పాత మిత్రులందరూ ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ ఆనందంగా పాతరోజులు గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా అప్పటి గురువులను ఘనంగా సత్కరించి, పాదాభివందనాలు చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ 26 సంవత్సరాల అనంతరం పూర్వ విద్యార్థులను కలవడం ఆనందంగా ఉందన్నారు. ఎందరో విద్యార్థులు ఉన్నత స్థాయిలో తమ ముందుకు రావడం, సన్మానించడం శుభ పరిణామమని కొనియాడారు. విద్యార్థులు మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. అంతకుముందు పూర్వపు విద్యార్థులు మాట్లాడుతూ గురువులు బోధించిన చదువులు, వారి ఆశీస్సుల కారణంగా తామంతా ఉన్నత స్థాయిలో ఉన్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అప్పటి ఉపాధ్యాయులు కృష్ణ ప్రసాద్, మల్లికార్జున రావు, నాగేశ్వర్ రావు, ప్రసన్నత రావు, రత్నకుమార్, శంకర్ రావు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## నెక్కొండ పోస్టల్ సిబ్బందిపై చర్యలు



**ప్రజాపక్షం/నెక్కొండ:**స్వాతంత్ర దినోత్సవం రోజు జాతీయ జెండా ఎగరవెయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన వరంగల్ జిల్లా నెక్కొండ మండల పోస్టల్ సిబ్బందిపై కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, నెక్కొండ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు నాయిని అనుష అశోక్ అన్నారు. వారు మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో దేశంలో చాలా ప్రాంతాల్లో కొందరు జాతీయ జెండాను అవమానించడం ఒక ఫ్యాషన్ గా మారిందని ఇది క్షమించా రని నేరమని ఇలాంటి వ్యక్తులను ఉద్యోగాల నుండి తొలగించాలని, అప్పుడే భారతదేశం అంటే ఏంటి, ఉద్యోగం అంటే ఏంటి, జాతీయ జెండాకు ఉండే విలువ ఏంటి, తెలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శులు రాంపల్లి రాజగోపాల్, గడ్డల సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

**ప్రజాపక్షం / వరంగల్ :** మొదటి విడితలో ఆగస్ట్ 11 రోజున ఆల్బెండజోల్ మాత్రలు తీసుకొని బాల బాలికలకు మాప్ అప్ (తిరిగి ) డే ఆగస్ట్18 న నిర్వహించనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబ శివరావు తెలిపారు. జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమము గురించి డాక్టర్ బి సాంబశివరావు మాట్లాడుతూ వివిధ డిపార్ట్మెంట్ల అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు స్వచ్ఛందంగా ఈ జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమంలో పాల్గొలన్నారు. ఒక సంవత్సరము నుండి రెండు సంవత్సరాల వయసు కలిగిన పిల్లలకు సగం టాబ్లెట్ చూర్ణం చేసి నీళ్లలో వేసి త్రాగించాలని, రెండు సంవత్సరాల నుండి 19 సంవత్సరాల వయసు పిల్లలకు పూర్తి ట్యాబ్లెట్ నమిలి మింగాలని వివరించారు. పిల్లలలో నులిపురుగులు శరీరంలో ఉండడం వలన వారి శారీరక, మానసిక అభివృద్ధి జరగకపోవడం, నీరసంగా, రక్తహీనతతో చదువుపై శ్రద్ధ లేకపోవడం మొదలగు లక్షణాలు కనిపిస్తాయని, ప్రతి మండల స్థాయిలో ఆశ వర్కర్లు, ఆరోగ్య కార్యకర్తలు , సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, టీచర్లు, సిడిపిఓలు, గ్రామపంచాయతీ కార్యదర్శులు ,ఎన్జీవోస్‌లు ప్రజలకు అవగాహన కల్పించాలని జాతీయ నులిపురుగుల కార్యక్రమమును విజయవంతం చేయాలన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమానికి సంబంధించిన మైక్రో యాక్షన్ ప్లాన్ తయారు చేయడం జరిగినది దానికి అనుగుణంగా ప్రతి నులిపురుగుల పంపిణీ కేంద్రాలకు సంబంధించిన మెడిసిన్స్, ఐఇసి మెటీరియల్స్ పంపిణీ చేయడం జరిగినదని, దానికి అనుగుణంగా కార్యక్రమమును నిర్వహిస్తామని తెలిపినారు. ఈ కార్యక్రమముని డిఐఓ డాక్టర్ ప్రకాష్ పర్యవేక్షిస్తారని, మండలాల వారీగా డిప్యూటీ డిఎంహెచ్వోలు డాక్టర్ ప్రకాష్, డాక్టర్ కొమురయ్య, ప్రోగ్రాం అధికారులు , డాక్టర్ రవీందర్, డాక్టర్ మోహన్ సింగ్ , డాక్టర్ అర్చన , డాక్టర్ విజయకుమార్, మానిటరింగ్ చేస్తారని తెలిపారు.

## పలు వివాహ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/టేకుమట్ల:**మండలంలో పెద్దంపల్లి గ్రామానికి చెందిన సినియార్ కాంగ్రెస్ నాయకుడు శాస్త్రాల సుధాకర్ సునితల కూతురు వివాహం పిఆర్ఎంఆర్ గార్డెన్‌లో జరుగగా,పంగిడిపల్లి గ్రామానికి చెందిన నానవేని కుమారస్వామి కోమల కూతురు వివాహం అమ్మ గార్డెన్‌లో జరిగింది నూతన వధూవరులను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర స్యనారయణరావు ఆశీర్వదించి చిరు కనుకను అందించారు .ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొటగిరి సతీష్ గౌడ్,మాజీ జెడ్పిటిసి పులి తిరుపతి రెడ్డి,వైనాల రవిందర్,బొల్లికొండ రాజయ్య,కొల్గూరి అనిల్,శాస్త్రాల కిరణ్,మోతే రాజమౌళి,గంధం సారయ్య,బొల్లపెల్లి శ్రీనివాస్.గట్టయ్య,సతీష్ రావు,శ్రీనివాస్ రావు తదితరులు పాల్గోన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీఎమ్మెల్యే



**ప్రజాపక్షం/ఖానాపూర్:**మండలంలోని బిఆర్ఎస్ నాయకులు తోట పుష్ప సతీష్‌ల కుమార్తె సుష్మ శ్రీకాంత్‌ల వివాహా మహోత్సవానికి, అదేవిధంగా బుధరావుపేట గ్రామానికి చెందిన దేశగాని యశోద చిన్న వీరయ్యల కుమారుడు సత్య జోష్నల వివాహానికి నర్సంపేట మాజీ ఎమ్మెల్యేపెద్ది సుదర్శన్ రెడ్డి ఆదివారం ముఖ్య అతిధిగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట మాజీ ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, సొసైటీ డైరెక్టర్ నీలం సాంబయ్య, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు తరాల శ్రీనివాస్, ఉద్యమకారుడు సీనియర్ నాయకుడు వల్లపు శ్రీనివాస్, డాక్టర్ బరిగల వీరన్న, కుందనపల్లి సుధాకర్, దేవులపల్లి యాలాద్రి, డెంకల వెంకటేశ్వర్లు, తోట జగన్నాథం, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటుదాం

**ప్రజాపక్షం/నల్లబెల్లి :**రానున్న స్థానిక సంస్థాల ఎన్నికల్లో నర్సంపేట నియోజక వర్గంలో బిజెపి పార్టీ సత్తా చాటుదామని వరంగల్ జిల్లా కార్యదర్శి గోగుల రాణాప్రతాపురెడ్డి అన్నారు . ఆదివారం వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని కొండైలుపల్లి గ్రామంలో పార్టీ జెండా ఎగుర వేసి మాట్లాడుతూ కేంద్రంలో ప్రదాని నరేంద్ర మోడి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై దేశ ప్రజలకు నమ్మకం కలిగిందన్నారు . అనంతరం పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి పార్టీ సిద్ధాంతం ప్రకారం నడుచుకోవాలన్నారు . ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తడుక వినయ్‌గౌడ్ ,జిల్లా కౌన్సిల్ సభ్యులు బొద్దిరెడ్డి ప్రతాపురెడ్డి ,సుధాకర్ ,పెంతల రవి , ఈర్ల నాగరాజ్ ,తిరుపతి ,తదితరులు పాల్గోన్నారు .

## పోచమ్మ తల్లి దేవాలయంలో ఘనంగా పూజలు

**ప్రజాపక్షం/నర్సంపేట :** నర్సంపేట పట్టణం వరంగల్ రోడ్ లోని పోచమ్మ తల్లి దేవాలయంలో బోనాల జాతర ఆదివారం పోచమ్మ తల్లిదేవాలయ డెవలప్మెంట్ కమిటీ నాయకులు దేవండ్ల రాంబాబు, కొలువుల వెంకటేష్‌ల ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహించారు. పిసిసి సభ్యులు పెండెం రామానంద్, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ ఓర్సు తిరుపతి, పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్ , మాజీ సొసైటీ వైస్ చైర్మన్ పాలాయి రవికుమార్ , మాజీ సర్పంచ్ చిలువేరు రజిని భారతి, కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి బైరి మురళి, వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసిరవి, కార్యదర్శులు గిరిగాని రమేష్ , మోటం రవి, పిన్నింటి కిరణ్ కుమార్ రెడ్డి , నాంపెల్లి వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొలువుల మధుకర్ , మాజీ వార్డు సభ్యులు. గాజుల రమేష్ , రామగోని సుధాకర్, వార్డ్ అధ్యక్షులు రామగోని శ్రీనివాస్, నాడెం నగేష్ తదితరులు పూజలలో పాల్గొని మొక్కులను చెల్లించుకున్నారు.